# వీక్ పాయింట్


పి.ఎస్.నారాయణ


**ఆఫీసుకు వెళ్ళిన అరగంటలోనే సీనియర్ మేనేజర్ సుభాష్‌చంద్రను మేనేజింగ్ డైరెక్టర్ తన ఛేంబర్‌లోకి పిలిచి ఆ రాత్రికే గుంటూరు వెళ్ళాలని, అక్కడ మూడు రోజులు వుండి డిపోలో జరుగుతున్న వ్యవహారాలన్నీ క్షుణ్ణంగా పరీక్షించి రిపోర్టు ఇవ్వాలని చెబుతూ టూటైర్ ఏసీకి రైలు టిక్కెట్టు చేతిలో పెట్టాడు. ''ఆ డిపో మేనేజరు బహు కిలాడీ అన్నట్లుగా చాలా కంప్లయింట్స్ వస్తున్నాయి జాగ్రత్త!'' అని కూడా హెచ్చరించారు.**

సుభాష్‌చంద్ర మహా స్ట్రిక్ట్ ఆఫీసరని ఆ కంపెనీలో మంచి పేరున్నది.

ఆ రాత్రి సుభాష్‌చంద్ర ఎక్కిన రైలు తెల్లవారేటప్పటికి గుంటూరు స్టేషన్‌లో ఆగింది. అప్పుడే తెల్లవారుతోంది. కార్తీక మాసపు చలి దంచేస్తోంది. పొడుగు చేతుల స్వెట్టర్ వేసుకున్నాడు. మెడకు మఫ్లర్ చుట్టుకున్నాడు. వీఐపీ సూట్కేసును చేత్తో పట్టుకుని ఆ ఏసీలో నుంచి దిగేటందుకు గాను తలుపు దగ్గరకు వస్తూనే ఉలిక్కిపడ్డట్లుగా ముందుకు చూచాడు. అక్కడ డిపో మేనేజర్ ప్రహ్లాదరావు నిలబడి వున్నాడు!

ఆశ్చర్యమేసింది. తను ఇది సర్ప్రయిజ్ చెక్ అనుకుంటున్నాడు... కాదన్న మాట... 'ఎమ్డీ తనను జాగ్రత్తగా ఉండమనటంలో వేరే అర్థమేమీ లేదు గదా' అనుకున్నాడు మనస్సులోనే.





అతడు సుభాష్‌చంద్రను చూస్తూనే వడివడిగా ముందుకు వచ్చి, ''నమస్కారం సార్!'' అన్నాడు.

''నమస్కారమండీ... పొద్దున్నే శ్రమ తీసుకొని స్టేషన్‌కల్లా వచ్చారు.. మనం పది గంటలకు ఆఫీసులో కలిసేవాళ్ళం కదా!'' అన్నాడు నవ్వుతూ.

బిక్కమొఖం వేయడం అతడి వంతయింది.

''నా మిసెస్ ఈ ట్రయిన్‌కు వస్తుంటే వచ్చాను!'' అన్నాడు తడబడుతూ ఇంకేం మాట్లాడాలో తెలియనట్లుగా.

''దెన్ క్యారీ ఆన్... ఆఫీసులో కలుద్దాం!'' అంటూనే సుభాష్‌చంద్ర చకచకా ఎగ్జిట్ గేటు వైపు నడవసాగాడు.

''సార్! సార్... మిమ్మల్ని నా కారులో డ్రాప్ చేస్తాను... ఒక్క నిముషం ... మా ఆవిడ ఎక్కడున్నదో చూసి పది నిముషాలు వెయిట్ చేయమని చెప్పి వస్తాను!'' అన్నాడు వెనకాలే పరుగెత్తుకుంటూ వస్తూ ప్రహ్లాదరావు.

''డోంట్ వర్రీ మిస్టర్! ... మీ పనులు మీరు పూర్తి చేసుకురండి... థాంక్యూ వెరీమచ్!'' అంటూనే వడివడిగా బయటకు వచ్చేశాడు చేతిలో సూట్కేసుతో. 'అతడి తీరు చూస్తుంటే తన రాక అతడికి సర్ప్రయిజ్‌గానే వున్నట్లున్నది!'' అనుకున్నాడు తిరిగి.

సుభాష్‌చంద్రకు డిపోలో జరిగే ట్రిక్కులు తెలుసు. డిపో తెరవాల్సింది పది గంటలకు. ఇప్పుడు అనుకోకుండా ప్రహ్లాదరావు తనను స్టేషన్‌లో చూశాడు కాబట్టి చాలా పెందరాళే తెరిచేసి చేయాల్సిన ఎడ్జస్టుమెంట్లన్నీ చేసేస్తాడు. అందుకే సరిగ్గా డిపో ఎదురుగా వున్న ఓ డొక్కు లాడ్జీలో పై గది తీసుకొని, స్నానం చేసి డిపో ఎప్పుడు తెరుస్తారా అన్నట్లుగా కిటికీలోనుంచి చూస్తూ కూర్చున్నాడు.

సుభాష్‌చంద్ర ఊహించిందే కరెక్టయింది. తొమ్మిదింటికే ప్రహ్లాదరావు కారులో డిపోముందు దిగాడు. డ్రైవరు పరుగెత్తుకుంటూ వెళ్ళి తాళంతీసి షట్టర్ పైకి లాగుతున్నాడు.

సుభాష్‌చంద్ర ఇక ఆలస్యం చేయలేదు. బ్రీఫ్‌కేస్ తీసుకొని చకచకా లాడ్జి మెట్లు దిగి ప్రహ్లాదరావు

లోపల కాలుపెట్టిన రెండు నిముషాల్లోనే తానూ కాలుపెట్టాడు అతగాడు ఉక్కిరిబిక్కిరి అయ్యేలా.

"గుడ్‌మార్నింగ్ సార్... గుడ్ మార్నింగ్!" అన్నాడు తడబడుతూ డిపో మేనేజరు.

'వెరీ గుడ్‌మార్నింగ్ మిస్టర్ ప్రహ్లాదరావ్... హౌ ఆర్ యూ!''

"ఫైన్ సార్... వెరీ ఫైన్.. మంచి హోటల్లో రూం దొరికిందా సార్? ... ముందుగా ఒక్క ఫోన్ కొట్టివుంటే నేనే మంచి రూం రిజర్వు చేసివుండేవాడిని కదా సార్!''

"దట్సాల్ రైట్... స్టాఫ్ ఎన్నింటికి వస్తారు?''

"ఇదుగో వచ్చేస్తారు సార్... ఆఫీసు టైం పది గదా!''

"నేను మీ రూంలో కూర్చుంటాను.. ఐ హోప్... మీకేం అభ్యంతరం లేదుగదా.!''

"నోనో సార్... ఇట్స్ ఎ ప్లెజర్ సార్!''

"క్యాష్‌బుక్కు, స్టాఫ్ అటెండెన్స్ రిజిష్టరు తెచ్చి ఇవ్వండి!''

ప్రహ్లాదరావుకు చెమటలు పడుతున్నాయి. 'సుభాష్‌చంద్ర పరమ దుర్మార్గుడు ... వాడిది గుండె కాదుట... ఇనప గుండుట... ఇవాళ నా ప్రాణం తీసేస్తాడు' అనుకున్నాడు మనస్సులోనే. "అలాగే సార్... ఇప్పుడే... రెండు నిముషాలు సార్!''

"ఓకే.. ఐ వాంట్ ఎ థ్రిల్లింగ్ కాఫీ... మీరు ఎక్కడనుంచి తెప్పిస్తారో నాకు తెలియదు... నేను దిగిన హోటల్లో దరిద్రపు కాఫీ ఇచ్చాడు.. రాస్కెల్!''

"నోనో సార్... గుంటూరు కాఫీ వండ్రఫుల్ సార్... మీకు హోటల్ కాఫీ నచ్చకపోతే చెప్పండి... నేను మా యింటి నుంచి తెప్పిస్తాను!''

"వద్దు ప్రహ్లాదరావ్... ఆమె పాపం పొద్దునే ఊరు నుంచి వచ్చారు గదా... ఆమెకు ఎందుకు శ్రమ!''

"నో సార్... ఫరవాలేదు సార్!''

"నోనో... హోటల్ నుంచి తెప్పించండి.. అవునూ! మీ మిసెస్ ఏ ఊరి నుంచి వచ్చారు?''

"విజయవాడ నుంచి సార్!''

"మరి అదేవిటి మా ట్రైన్ నడికుడి వైపుగా వచ్చింది గదా... అక్కడెందుకు వెయిట్ చేస్తున్నారు మీరు?'' అన్నాడు సగం కళ్ళు మూసుకుని నవ్వుతూ.

ప్రహ్లాదరావు ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. "గేటు దగ్గర టీసీని అడిగితే వెధవ తెలియకపోతే తెలియదని చెప్పాలి... విజయవాడ నుంచి వచ్చే రైలు నంబరు ఒన్ మీద ఆగుతుందన్నాడు... అది ఆగింది నెంబర్ టూ... నేనిక్కడ ఖంగారుపడుతూ పెట్టెలన్నీ వెతికాను! ఆవిడేమో రెండు మీద దిగి నాకోసరం చూసి చూసి ఆటో ఎక్కి ఇంటికి వెళ్ళిపోయింది!''

"మైగాడ్... చాలా డిజపాయింట్ అయివుండాలి! సీ మిస్టర్ ప్రహ్లాదరావ్... మీరు మంత్లీ ఎకౌంట్ హెడ్డాఫీసుకు పంపిస్తారు గదా... ఆ ఫైల్ నాకివ్వండి!''



## దశ తిరిగింది

'బ్లాక్' సినిమాతో రాణి దశ తిరిగింది. అంతకుముందు ఎన్ని సినిమాలు చేసినా అవన్నీ ఎక్కువగా గ్లామర్ రోల్స్. ఇప్పుడు రాణి డేట్స్ దొరకడం కష్టంగా వుంది. సక్సెస్ వచ్చినప్పుడు సొమ్ము చేసుకోకుండా చాలా జాగ్రత్తగా కథల్ని అంగీకరిస్తూ వుంది. కొత్త డైరెక్టర్ల కథలు వినడానికి కూడా ఆమె ఇష్టపడ్డం లేదు. రవిచోప్రా తీస్తున్న 'బబుల్' సినిమాలో వేస్తున్న పాత్ర ఆమెకో సవాల్. సినిమాలో ఆమె భర్త సల్మాన్ ఒక ప్రమాదంలో చచ్చిపోతాడు. అత్తమామలైన అమితాబ్, హేమమాలిని ఇంకో పెళ్ళి చేసుకోమని రాణిని కోరుతారు. అప్పుడు జరిగే సంఘర్షణలో రాణి అద్భుతంగా నటించిందని అంటున్నారు.

"ఒన్ మినిట్ సార్! శంభూ! అర్జంటుగా ఫ్లాస్క్ బాగా కడిగి తీసుకువెళ్ళి శంకర్ విలాస్‌లో రెండు స్పెషల్ కాఫీలు పట్రా... సార్! షుగర్...?''

"నో ప్రాబ్లమ్... కాఫీ స్ట్రాంగ్‌గా వుండాలని చెప్పండి!''

"యస్ సార్...!''

"మీరు ట్రాన్స్‌పోర్టుకు ట్రక్కులు అద్దెకు తెప్పిస్తారు కదా... ఆ ఫైలు కూడా కావాలి!'

'వుండరా మొగుడా... అయిదు నిముషాల్లో నా ప్రాణాలు గూడా ట్రేలో పెట్టి ఇవ్వమనేలా వున్నావ్!'' అనుకున్నాడు మొఖం వెనక్కు తిప్పుకొని పళ్ళు కొరుకుతూ. "అలాగే సార్...!'' అన్నాడు.

"ఒక్క నిముషం మిస్టర్ ప్రహ్లాదరావ్! డిపో తెరిచేది పదింటికి గదా... రోజూ మీరొక్కరే తొమ్మిదింటికి వస్తారా?''

'అవునురా... వస్తాను... ఇక్కడే ఒక్కడినే కూర్చుని ఉరేసుకు చస్తాను.. ఏం నీకేమైనా అభ్యంతరమా?' గొణుక్కున్నాడు. "ఇవాళ ఒంగోలుకు ఓ కన్‌సైన్‌మెంట్ పోవాలి సార్... ట్రాన్స్‌పోర్టర్ తొమ్మిదింటికల్లా లారీ పంపుతానన్నాడు... వాడొచ్చాడనుకోండి... వాడి టైం అంతా నేనేదో తినేసినట్లు తిడుతూ కూర్చుంటాడు నేను డిపో తెరిచేటంతవరకూ... ఆపైన కంపెనీకి వెయిటింగ్ చార్జీలు...'' అన్నాడు వెనక్కు తిరిగి నవ్వు మొఖంతో.

"ఐసీ... గుడ్.. మరి గోడౌన్ కీపర్ అక్కర్లేదా... అవునూ సుబ్బారావే కదూ!''

"అవును సార్... అవును అతగాడే... అడుగో మాటల్లోనే వచ్చేశాడు! సుబ్బారావ్ ఇట్రా... హైద్రాబాద్ నుంచి సీనియర్ మేనేజర్ సుభాష్‌చంద్ర గారు వచ్చారు... నిన్ను అడుగుతున్నారు!'' అన్నాడు.

సుబ్బారావు మొఖం నల్లగా మాడిపోయింది. 'పొద్దున్నే ఇవ్వాళ వీడికి తద్దినం పెట్టాలా... ఎవడి మొఖం చూస్తూ లేచాడో... ఈ దరిద్రుడి మూలకంగానే ఒకసారి తను ఆరునెలలు సస్పెండ్ అయి రోడ్లు పట్టుకు తిరిగింది!'

"వచ్చె సార్! గుడ్‌మార్నింగ్ సార్...!'' అన్నాడు ఏడవలేక నవ్వుతూ రెండు చేతులూ జోడించి.

"గత మూడు నెలల్లో మన డిపోనుంచి రిటయిల్ పాయింట్స్‌కు స్టాకు ఎంతెంత పంపాం... ఎవరి ద్వారా పంపాం... వాళ్ళకు ఎంత పే చేశాం... స్టేట్‌మెంట్ తయారుచేసి పట్టుకురా! ఓకే...''

"ఇప్పుడే తెస్తాను సార్!''

"మిస్టర్ ప్రహ్లాదరావ్! నేను రాగానే మిమ్మల్ని క్యాష్ బుక్కు, అటెండెన్స్ రిజిష్టర్ అడిగాను.. ఇంతవరకూ రాలేదు... డిపోలో అసలు అవి వున్నయ్యా లేవా?'' కంఠం కరుకుగా పెట్టి అన్నాడు.

"క్యాష్ బుక్కు క్యాషియర్ బీరువాలో పెట్టి తాళం వేసుకు వెళ్లాడు సార్... అటెండెన్స్ రిజిష్టర్ హెడ్‌క్లర్క్

రాగానే ఇస్తాను సార్!''

''కాఫీ ఎక్కడా?''

''శంభు వెళ్ళాడు సార్... వచ్చె... వస్తుంది సార్... ఫైవ్ మినిట్స్ సార్!''

''మన డిపోలో ఆరునెలల క్రితం చిన్న ఫైర్ యాక్సిడెంట్ అయి రెండు లక్షల రూపాయల మెటీరియల్ కాలిపోయింది... ఇంతవరకూ ఇన్సూరెన్స్ డబ్బు రాలేదు... వాళ్ళని కారణం అడిగితే మనం అన్ని కాగితాలూ సక్రమంగా ఇవ్వలేదంటున్నారు... ఆ ఫైలు బయటకు తీయించండి... రేపొకసారి వాళ్ళ ఆఫీసుకు వెళ్ళివద్దాం!''

''ఓకే సార్! .. అదుగో కాఫీ వచ్చేసింది సార్!'' అన్నాడు పళ్ళన్నీ బయటపెట్టి నవ్వుతూ.

''నేను ఇక్కడికి వచ్చేముందు మీ పర్సనల్ ఫైల్ తెప్పించి చూశాను... యూ ఆర్ మోస్ట్ ఎఫిషియంట్ డిపో మేనేజర్ అని అది చూస్తే నాకు అర్థమయింది!... కానీ వెధవ ఇన్సూరెన్స్ క్లెయిమ్ రాకపోవటమేమిటండీ ఇన్నాళ్ళయినా?''

''దానికి చిన్న ప్రాబ్లమ్ వున్నది సార్!... అదుగో కాఫీ త్రాగండి ముందు... శంభూ! నాకు వద్దు.. అది కూడా ఫ్లాస్కులో పోసి వుంచి సార్‌కి గంటగంటకీ ఇస్తుండు!''

''ఫైన్... క్యాషియర్ వచ్చాడా?... క్యాష్ బుక్కేది?''

''అదుగో శ్యామలరావు వస్తున్నాడు.. శ్యామలరావ్ ఇట్రా... క్యాష్‌బుక్ వెంటనే పట్టుకురా!'' అన్నాడు లోపలకు వస్తున్న అతడిని చూస్తూనే.

''ఇప్పుడేగా తగలడింది.... అప్పటికీ అరగంట ముందు తగలడ్డాను - ఇంట్లో వంటచేసి, పిల్లల్ని స్కూలుకు పంపి ... అప్పుడే రంకెలా... వస్తున్నానయ్యా మహానుభావా! చేసేవన్నీ ఛండాలపు పనులు... క్యాష్‌బుక్కు మాత్రం అర్జంటుగా అప్‌డేట్ అవ్వాలి... నేను ఇంటికి తీసుకువెళ్ళి అన్నీ సరిచేసి తీసుకువచ్చేటప్పటికి తలప్రాణం తోకకు వచ్చింది! ఆ హెడ్డాఫీసువాడు తగలడేది పది గంటలకు గదా!''

ప్రహ్లాదరావు మొఖం తెల్లగా పాలిపోయింది. నిముషంపాటు నోరు పెగల్లేదు. తేరుకుని చేత్తో నోటి మీద కొట్టుకుంటూ, ''శ్యామల్రావ్! స్టాప్ దట్ నాన్సెన్స్... ఇటురా... హెడ్డాఫీసు నుంచి సుభాష్ చంద్ర గారు వచ్చి ఇక్కడున్నారు... నిన్ను క్యాష్ బుక్కు తీసుకురమ్మనమంటున్నారు!'' అన్నాడు.

అవతల హాల్లో పెద్ద శబ్దమయింది మనిషి కిందపడ్డట్లుగా.

''స్టెనో ఎక్కడ?''

''ఇవ్వాళ రావడం లేదు సార్... ఆ అమ్మాయి పెళ్ళికి నిశ్చయతాంబూలాలట... శెలవు పెట్టింది!''

''ఫైన్ మిస్టర్ ప్రహ్లాదరావ్! ... క్యాష్‌బుక్కులో బ్యాలెన్స్‌ను మరోసారి ఎర్రసిరాతో వేసి సంతకం పెట్టండి... పదండి క్యాష్ చెక్ చేద్దాం!'' అన్నాడు లేస్తూ. ''ఫైన్ యార్... మీరు తెప్పించిన కాఫీ చాలా బాగుంది... థాంక్యూ!''

''హిహిహి!'' అన్నాడు రెండు చేతులూ నలుపుకుంటూ. ''గుంటూరులో శంకర్ విలాస్ కాఫీ అంటే టాప్ సార్! ఒక నిముషం సార్... శ్యామల్రావ్ ఏం చేస్తున్నాడో చూసి పిలుస్తాను సార్ మిమ్మల్ని!''

''శంభుని పిలవండి!'' అన్నాడు తిరిగి కూర్చుంటూ సుభాష్‌చంద్ర.

శంభు లోపలకి వచ్చాడు.

''పొద్దున్నే అమ్మగారు మేనేజరు గార్ని బాగా చివాట్లు పెట్టిందేమిటి అట్లా వున్నాడు ఆయన!'' అన్నాడు దగ్గరికల్లా పిలిచి చిన్నగా నవ్వుతూ.

''దేనికి సార్!'' అతగాడికేమీ అర్థం కాలేదు.

''స్టేషన్‌లో ఆమెను రిసీవ్ చేసుకోనందుకు!''

''స్టేషనకు దేనికి సార్?''

''ఓకే.... ఫైన్!'' సుభాష్‌చంద్రకు అర్థమయిపోయింది అసలు విషయం. ''ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోసి పట్టుకురా... మరో రెండు పోయించుకురా దాంట్లో... డబ్బు తీసుకెళ్ళు!'' అంటూ పర్సు తీశాడు జేబులోనుంచి.

''మేనేజరు గారు అరుస్తారు సార్ మీ దగ్గర డబ్బులు తీసుకుంటే!''

''తీసుకోకపోతే నేనరుస్తాను!'' అంటూ యాభై రూపాయల నోటు ఇచ్చి, ''ఇందాకటి వాటికి కూడా ఇందులోనే తీసుకో!''

ప్రహ్లాదరావు క్యాష్‌బుక్కు తెచ్చాడు అయిదు నిముషాల తరువాత. సుభాష్‌చంద్ర చెప్పినట్లుగా సంతకం పెట్టి ఇచ్చాడు.

''సార్! నాకు అవమానంగా వున్నది సార్!'' అన్నాడు వంగి తలవంచుకొని వినయంగా.

''ఫైన్... దేనికి?''

''కాఫీకి మీరు డబ్బులు...?''

''ఓకే ఫైన్.. ఒక కాఫీ కంపెనీ ఖర్చు... మిగతావి నా ఖర్చు... లంచ్ కూడా మీదే... ఓకేనా.. ఫైన్ యార్... హుషారుగా వుండండి... చిన్నచిన్న వాటిని పట్టించుకోకూడదు!'' అంటూనే భుజం తట్టి, ''మీరు నెల్లూరు డిస్ట్రిక్ట్‌లో వున్నప్పుడు మన ప్రొడక్ట్స్ బాగా మార్కెట్ చేసినందుకు స్పెషల్ అవార్డు ఇచ్చారు గదా... ఫైన్!'' అంటూ క్యాష్‌బాక్స్ దగ్గరకు వెళ్లాడు.

అప్పటికి స్టాఫంతా వచ్చారు. అందరూ లేచి నమస్కారాలు పెట్టారు.

శ్యామల్రావుకు అయితే ఏడ్చినట్లుగా కళ్ళు ఎర్రబడి వున్నాయి. వణికిపోతున్నాడు.

''ఏమని చెప్పను సార్... ఒక్కటి గాదు... బి.పి., సుగర్, ఫిట్స్... అన్నిటికీ మించి చాలా లావవ్వటంతో కదల్లేకపోతుంది సార్... ఇంట్లో అన్నీ నేనే చేయాలి సార్! చస్తున్నాను...!''

''మందులిప్పించటం లేదా?''

''నా జీతంలో సగం దాని మందులకే అయిపోతుంది సార్!''

''మెడికల్ బిల్లులు పెడుతున్నావు గదా!''

అతడు ఆయన వంక చూస్తూనే నిలువుగుడ్లేశాడు. సుభాష్‌చంద్ర ప్రహ్లాదరావు వంక తిరిగి, ''మీరు గత రెండు సంవత్సరాలలో డిపోలో స్టాఫ్‌కు మెడికల్ ఖర్చుల కింద ఎంత ఇచ్చిందీ నాకు సాయంత్రంలోగా స్టేట్‌మెంట్ కావాలి... ఓకే... ఫైన్!'' అంటూ ప్రహ్లాదరావు చెస్టు తెరిచి అందులో డబ్బు బయటపెడుతుంటే చూశాడు.

''సుబ్బారావ్! ఒంగోలు కన్సయిన్‌మెంట్ వెళ్ళిందా?''

''లేదు సార్!... ఇంకా లారీ రాలేదు!''

''వాళ్ళతో ఇదే ప్రాబ్లమయ్యా... దానికోసరమని పొద్దున తొమ్మిది గంటలకే మీ మేనేజరు గారు డిపో తెరుచుకు కూర్చున్నారు... మిస్టర్ ప్రహ్లాదరావ్! ఆ ట్రాన్స్‌పోర్టర్ పర్‌ఫార్మెన్స్ బాగున్నట్లు లేదు.... ఒక్కసారి నాకు వాళ్ళ కాంట్రాక్ట్ ఫైలు చూపించండి!'' అంటూనే వెనక్కు తిరిగి, ''మిస్టర్ సుబ్బారావ్!... ఇక్కడున్న క్యాష్ మొత్తం లెక్కపెట్టి... ఏ డినామినేషన్‌లో ఎంతున్నదో కాగితం మీద వేసి నా దగ్గరకు పట్టుకురండి!'' అంటూనే మేనేజర్ ఛేంబర్‌లోకి వచ్చి కూర్చున్నాడు సుభాష్‌చంద్ర.

వెనగ్గా ప్రహ్లాదరావు చేతులు అటూఇటూ తిప్పుతూ స్టాఫ్‌కు ఏవేవో సైగలు చేస్తూ ఆయన వెనకే లోపలికి వచ్చాడు - లోలోపలే పరమ అసహ్యంగా సుభాష్‌చంద్రను తిట్టుకుంటూ.

''క్యాష్ రెండు లక్షల దాకా ఎందుకున్నది మన



దగ్గర? ... కంపెనీ రూల్స్ ప్రకారం ఎప్పుడూ పదిహేను వేలకు మించి వుండగూడదు గదా... బ్యాంకులో ఎందుకు వేయలేదు?"

"శనివారం బ్యాంక్ క్లోజ్ అయింతరువాత కలెక్షన్స్ సార్ అవి!"

"ఓకే... ఓకే ... ఫైన్... అందరూ క్యాషే ఇచ్చారా.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాతికవేలు మించితే చెక్కుగాని, డ్రాఫ్టు గాని ఇవ్వాలి గదా!"

"పాతికవేల లోపే సార్... చిన్నచిన్న వ్యాపారస్థులు ఇచ్చిన డబ్బులు అవి!"

"ఐసీ.. ఫైన్... మొత్తాన్ని బ్యాంకుకు పంపించి మన అకౌంట్‌లో జమచేయించండి!" అంటూనే టేబుల్ మీద ఫైల్స్ తీసి చూస్తూ. "శంభూ! కాఫీ!" అన్నాడు పెద్దగా.

తరువాత అరగంటకు సుబ్బారావు వచ్చి డబ్బు ఎంత వున్నదీ వేసిన కాగితం ఇచ్చాడు.

"అరె! ఫైన్... వండ్రఫుల్... డిపో మేనేజర్ అంటే అలా వుండాలి... మీరు చాలా గొప్పగా మేనేజ్ చేశారు ప్రహ్లాదరావు గారూ!" అన్నాడు నవ్వుతూనే కళ్ళు చికిలించి.

ప్రహ్లాదరావుకు సుభాష్‌చంద్ర చెబుతున్నది అభినందనలో, తిట్లో అర్థంగాక 'హి హిహి' అని నవ్వి ఊరుకున్నాడు.

"లంచకి హోటల్‌కు వెళ్దామంటారా... ఇక్కడికే తెప్పించమంటారా?" వినయంగా అడిగాడు.

"ఫైన్... ఇక్కడే బాగుంటుంది... మనిద్దరం కబుర్లు చెప్పుకుంటూ తినేయవచ్చు! ఓకే!... ఇంకో విషయం ... మీరు వెంటనే ఎవరినైనా స్టేషన్‌కు పంపించి రేపు రాత్రికి నాకు హైద్రాబాద్‌కు టిక్కెట్టు తెప్పించాలి!"

"యస్ సార్!" అన్నాడు హుషారుగా ప్రహ్లాదరావు – వీడి పీడా రేపటితో వదులుతున్నందుకు ఆనందంతో.

"అదీ స్పిరిట్ అంటే... డిపో మేనేజర్ ఎప్పుడూ హుషారుగా వుండాలి!"

ఆ మాటకు ఒక్కసారి మొఖం పీక్కుపోగా బయటకు వెళ్ళాడు ప్రహ్లాదరావు.

లంచ్ వచ్చింది. అటెండర్ మేనేజర్ టేబుల్ మీద కాగితాలన్నీ తీసి శుభ్రం చేసి ప్లేట్లు పెట్టాడు సుభాష్ చంద్ర, ప్రహ్లాదరావు సుబ్బారావుతో మాట్లాడుతూ స్టోర్స్ చూస్తున్నప్పుడు.

వాష్ బేసిన్ దగ్గర చేతులు కడుక్కు వచ్చి కూర్చున్నారు ఇద్దరూ.

డిపో అంతా నిశ్శబ్దంగా వున్నది. అందరూ లంచ్ చేస్తున్నారు.

అటెండరు ఆ గది తలుపు దగ్గర నిలుచున్నాడు వాళ్ళకు ఏమైనా కావాల్సి వస్తుందేమోనన్నట్లుగా.

"ఫైన్... నువ్వెళ్ళి భోజనం చేయి!" అంటూనే అతడిని పంపించేసి, "సెల్ఫ్ సర్వీస్ ఈజ్ ద బెస్ట్ సర్వీస్!.. ఏమంటావ్ ప్రహ్లాదరావ్!" అన్నాడు సుభాష్‌చంద్ర.

"కరెక్ట్ సార్! మీరు చెప్పింది నిజం సార్... యూ ఆర్ గ్రేట్... మా యింట్లో నేనూ అంతే సార్... నాకు కావాల్సినవి నేనే ప్లేట్లో పెట్టుకు తినేస్తాను!"

"ఫైన్... ఐ లైక్ యూ!"

"సార్... ఈ మిర్చి బజ్జి చూడండి సార్... గుంటూరు స్పెషల్... బ్రిడ్జి కింద బండిమీద తెప్పించాను... చాలా బాగుంటుంది సార్!"

"అరె ఫైన్ యార్... ఐ లైక్ ఇట్!" అంటూనే ఒకటి చేతిలోకి తీసుకుని కరకరా నములుతూ, "థాంక్యూ ప్రహ్లాదరావ్... థాంక్యూ!" అన్నాడు సుభాష్‌చంద్ర. 'అవునూ.. పొద్దున రాగానే నేను మీ అటెండెన్స్ రిజిష్టర్ అడిగానే... అసలు లేదా రిజిష్టరు మీకు!"

ప్రహ్లాదరావు జావలా జారిపోయాడు.

"చెప్పాను గదా సార్ అది హెడ్‌క్లర్క్ దగ్గర వున్నదని.. స్టెనో ఎంగేజిమెంటుకు అందరినీ పిలిచింది సార్... అంతా వెళితే ఇక్కడ పనికి ఇబ్బంది కదా అని మా అందరి తరపునా హెడ్‌క్లర్క్‌ను వెళ్ళమన్నాం సార్.. ఇంకా భోజనాలు కాలేదేమో... లేకపోతే ఆయన ఈపాటికి వచ్చేవాడు సార్... రంగనాధం గారు చాలా సిన్సియర్ సార్!" అన్నాడు నీళ్ళు నములుతూ.

"గుంటూరులో మిర్చి బజ్జీలు ఏం కలిపి చేస్తారో గానీ మాకు అక్కడ ఇలాంటివి దొరకవయ్యా!"

"యస్ సార్.. అవును సార్!"

"కంపెనీ తరపున ఏదైనా ప్రజంటేషన్ పంపించారా మరి ఆ అమ్మాయికి?"

**"నాకు ఒక చిన్న వీక్‌పాయింట్ వున్నది సార్! రోడ్డుపైన బండిమీద అమ్మే పచ్చిమిరపకాయ బజ్జీలంటే మహా యిష్టం... ఆ విషయం మన కంపెనీలో ఒక్క సుధీర్‌కే తెలుసు... డిపో మేనేజర్ వాటిని నాకు తెప్పించి పెట్టాడు – బండిమీదవని మరీ చెబుతూ!"**

"లేదు సార్! ... యస్సార్!"

"పంపారా లేదా?" అరుస్తున్నట్లుగా అడిగాడు.

"పంపాను సార్... కానీ కంపెనీ నుంచి కాదు సార్... మేమంతా కలిసి తలా కాస్తా.."

"ఫైన్.. ఫైన్ యార్... కంపెనీలో ఎంటర్‌టైన్‌మెంట్ ఖర్చులు వేలల్లో వస్తున్నాయి... మనకు పార్టీలు అంతమంది వున్నారా?"

"లేకేంసార్... జిల్లా మొత్తంనుంచి వస్తుంటారు గదా సార్.. మనకు అసలే పోటీ ఎక్కువగా వున్నది. అందుకని కాస్త పెద్ద పార్టీ అనుకుంటే హోటల్లో డిన్నర్ ఇస్తాను సార్!"

"ఫైన్... గుడ్... చూచాను... సేల్స్ కూడా బాగానే ఇంప్రూవ్ అయినయి!"

"యస్ సార్.. అవును సార్... మీ అభిమానం సార్!"

"మిస్టర్ ప్రహ్లాదరావ్! మనకు పార్టీలనుంచీ రావాల్సిన బాకీలేమైనా వున్నాయా?"

"నెగ్లిజిబుల్ సార్... అసలు నేను అప్పు ఇవ్వను సార్!"

"గుడ్... శంభూ! రెండు కాఫీలు పట్టుకురా!"

***

మూడోరోజు ఉదయం పది గంటలకప్పుడు సుభాష్‌చంద్ర ఎమ్‌డీ రూమ్‌లో ఆయన ఎదురుగా కూర్చుని వున్నాడు.

"మీరు నాకు గుంటూరు వెళ్ళేటందుకుగాను రైలు టిక్కెట్టు ఎవరి ద్వారా తెప్పించారు?"

"మామూలుగానే ... రిసెప్షనిస్ట్ ద్వారా!"

"ఆ అమ్మాయిని పిలిచి రిజిగ్నేషన్ లెటర్ తీసుకోండి!"

"ఎందుకు?"

"ఆ అమ్మాయికో వీక్ పాయింట్ వున్నది... సుధీర్‌తో మాట్లాడుతుంటే ఆవిడగారికి పమిట జారిపోయిన సంగతి కూడా తెలియదు!"

"మై గాడ్!"

"నేను గుంటూరులో రైలు దిగేటప్పటికి డిపో మేనేజరు నన్ను రిసీవ్ చేసుకునేటందుకు స్టేషన్‌కు వచ్చాడు అంటే నేను వస్తున్నట్లుగా వాడికి ముందుగానే వార్త అందిందన్నమాట! దాంతో లెక్కలన్నీ సరిచేసి అట్టిపెట్టాడు... వాడి వీక్‌పాయింట్స్ ఆఫీసు ఖర్చుల్తో తాగటం... తనను ఎవరూ ఏమీ అనకుండా స్టాఫ్ అందరికీ దొంగ మెడికల్ బిల్లులు పాస్ చేయటం.. ఆపైన ఆఫీసు డబ్బును స్వంతంకి తినేయకపోయినా కొద్దిరోజులు అటూయిటూ తిప్పటం..."

"నీ రాకను సుధీర్ తెలియబరిచాడంటావా?"

"ఎంత గొప్ప హంతకుడయినా హత్యా సమయంలో చిన్న తప్పయినా చేస్తాడనేది ప్రతి డిటెక్టివ్ చెప్పే మాట... అలాగే పకడ్బందీగా జరిగిన ఓ హత్యకేసులో ఓ హంతకుడిని అగ్గిపుల్ల పట్టించి ఇచ్చింది!"

"అదెట్లాగబ్బా!"

"ఆ హంతకుడికి ఎప్పుడూ చెవిలో అగ్గిపుల్ల పెట్టుకొని తిప్పుకోవటం అలవాటు... హతుడి గదిలో డిటెక్టివ్‌కు అగ్గిపుల్ల దొరికింది... దానికి గుబిలి అంటుకుని వుండడంతో హంతకుడు ఎవరైందీ తేలిగ్గా తెలిసిపోయింది!"

"అది నిజమే గానీ... సుధీరే ఆ ఇన్ఫర్మేషన్ ఇచ్చాడని ఎందుకనుకోవాలి... రిసెప్షనిస్టే చెప్పి వుండవచ్చు గదా!"

"నాకు ఒక చిన్న వీక్‌పాయింట్ వున్నది సార్! రోడ్డుపైన బండిమీద అమ్మే పచ్చిమిరపకాయ బజ్జీలంటే మహా యిష్టం... ఆ విషయం మన కంపెనీలో ఒక్క సుధీర్‌కే తెలుసు... డిపో మేనేజర్ వాటిని నాకు తెప్పించి పెట్టాడు – బండిమీదవని మరీ చెబుతూ!"

"అయితే ఇప్పుడేం చేద్దాం అంటావ్?"

"విజయవాడ నుంచి శ్రీకాకుళం ట్రాన్స్‌ఫర్ అయిన డిపో మేనేజర్‌కు ఈ మూడేళ్ళలో బాగా బుద్ధి వచ్చి వుంటుంది... వాడిని గుంటూరుకు, వీడిని శ్రీకాకుళంకు మార్చండి!"

"సుధీర్ విషయమో... వాడు నాకు బావమరిదయ్యా!"

"నిజమేననుకోండి! ఈలాంటి విషయాల్లో ఎవరైనా ఒకటే... మీకు బెంగాల్ టైగర్ అని పేరు... మీరంటే అందరికీ హడలే... పోనీయ్ ఒకసారి పిలిచి గట్టిగా వార్నింగ్ ఇవ్వండి!"

"నాకూ ఒక వీక్‌పాయింట్ వున్నదయ్యా సుభాష్ చంద్రా! నువ్వన్నట్లు ఆఫీసులో నేను పులినే... కానీ ఇంట్లో వాళ్ళ అక్కయ్య ముందు...!"

★